

# ఋణం తీరింది

యం.యల్.రంగస్వామి



“అదీసంగతి” అన్నాడు రమణ.

సరిగ్గా అదే సమయానికి బుల్లెట్ సడన్ బ్రేక్‌తో “ఇక కదల్లేనంటూ” ఆగిన శబ్దం వినబడింది.

మూర్తి అటువైపు చూశాడు.

బుల్లెట్ పై కూర్చున్న వ్యక్తి ఇంగ్లీష్ సినిమా హీరో క్లైంట్ ఈస్టువుడ్‌లా వున్నాడు.

ఒక్క గెంతులో మూర్తి, రమణ దగ్గర కొచ్చాడు.

“నేం చెప్పానే- డి. సి. ఆపరేషన్ కేస్ — దానికి సంబంధించిన వ్యక్తి ఈయనే” అంటూ రమణ వైపు చూపించాడు మూర్తి.

అప్పుడే నోట్లోంచి పైపు తీశాడు — ఇక వుండ లేనంటూ పొగ గుప్పున ఉరికింది. విసురుగా ఛేర్ తిరగడం, ఆ వ్యక్తిఅందులో అంతే విసురుగా కూర్చోడం ఒక్క క్షణంలో జరిగిపోయాయి.

“రమణా! నేను చెప్పానే — నీ సమస్యను పరిష్కారం చేయగల వ్యక్తి అని — ఈయనే కె.డి. రావ్” — మూర్తి రమణ వైపు చూశాడు. గంభీరంగా వున్నాడు కె. డి. రావు — కళ్ళు, చింత నిప్పులు ఒకేలా వున్నాయి. ఒక్కసారిగా అన్నాడు “సమస్య ఎలా మొదలయ్యింది” కె. డి. రావ్, “క్లుప్తంగా చెబుతాను —” మూర్తి మొదలెట్టాడు.

“ఇతను విజయవాడలో వున్నప్పుడు ఓ హోటల్లో భోజనం చేసేవాడు. హోటల్, ఇల్లు ఒకటే కావడం వల్ల, ఆ యింటి అమ్మాయి వడ్డిస్తూ వుండేది. ఆమె పొందు కోసం ఈయన ప్రయత్నం చేయడం; దాన్నే అవకాశంగా తీసుకుని ఆ అమ్మాయి ఈయన్ని పెళ్ళి వరకు లాగడం, వీధిలో వున్న వాళ్ళ ఒత్తిడి వలన ఆ అమ్మాయిని రిజిస్టర్డ్ మ్యారేజ్ చేసుకోవడం జరిగిపోయింది. ఇప్పుడు ఆ అమ్మాయి సహజంగా చనిపోవాలి”—

“మీ వివరాలు — అంటే మీ ఆస్తిపాస్తులు, కుటుంబ సభ్యుల గురించి ఆ అమ్మాయికి తెలుసా?” కె. డి. రావ్ అన్నాడు.

“నేను ఒంటరినని మాత్రం చెప్పాను. ఇక్కడి కొచ్చాక అద్దె యిల్లు వెదికి తనకు ఉత్తరం వ్రాస్తానని చెప్పి వచ్చాను”— రమణ



## విజయ్...మీట్

విజయ్ డొమెస్టిక్ ఎలక్ట్రికల్ ఎప్లయెన్సెస్ సంస్థ యిటీవల తాజ్ కోరమండల్‌లో ఆంధ్రప్రదేశ్ డీలర్ల సమావేశం జరిపింది. 400 మంది డీలర్లు హాజరైనారు. సినీనటి రాజ్యలక్ష్మి విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేశారు. శ్రీ డి. పార్థసారధి రెడ్డి అధ్యక్షత వహించారు.

హైదరాబాద్ బ్రాంచి ఏరియా మేనేజర్ శ్రీ చంద్రశేఖరరెడ్డి స్వాగతం చెప్పారు. శ్రీ వి. జయగోపాల్ రెడ్డి తమ సంస్థ ఆశయాల గురించి వివరించారు.

ప్రొడక్ట్ మేనేజర్ శ్రీ బాలకృష్ణారెడ్డి తమ సంస్థ కొత్తగా తయారు చేస్తున్న పరికరాలు గురించి వివరించారు. శ్రీయుతులు ఎ. కపాలి, సిహెచ్. సత్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

సమాధానం. కె.డి.రావ్ తలూపుతూ, బల్లపైనున్న స్కాచ్ విస్కీని ఖాళీ చేశాడు.

"మూర్తీ! మొన్న ప్రత్తి వ్యాపారంలో ముప్పై వేలు నష్టమని చెప్పావే — దాని గురించి ఏమాలోచించావ్".

"భరించడమే" అన్నాడు భారంగా.

"అక్కర్లేదు దానికో ఫార్ములా నా దగ్గరుంది — అది డబుల్ ఫోర్" అన్నాడు పొగ వదులుతూ.

"అంటే "

"అటు డి.సి. ఆపరేషన్ అవుతుంది ఇటు ఇన్సూరెన్స్ కంపెనీ నుండి నీ నష్టానికి పదిరెట్లు ఎక్కువ వస్తుంది " అంటూ ఫార్ములా వ్రాశాడు.

ప్రత్తి నష్టము x 10 డి.సి -- డబుల్ ఫోర్.

పిచ్చెక్కి పోయింది మూర్తికి.

రమణ కూడా ఆ పరిస్థితి దాటి పోయాడు.

బేరర్ రాకతో — టేబుల్ విస్కీ సరంజామాతో కళకళలాడుతోంది.

"ఇదెలా సాధ్యం" అంటూంటే వినకుండా, ఒక్క గెంతుతో బుల్లెట్ దగ్గరకు పోవడం, సైడ్ బాక్సులో నుండి చిన్న అట్టపెట్టె అందుకోవడం, టేబుల్ చేరడం అన్నీ ఒక్కసారిగానే జరిగిపోయాయి.

అట్టపెట్టె వైపు ఆశగా చూస్తున్నాడు మూర్తి.

అరగంట మౌనంగా గడిచిపోయింది.

"జాగ్రత్తగా వినండి" అంటూ మౌన భంగం చేశాడు.

పల్స్‌రేట్ ఇద్దరికీ పెరిగింది.

"ఇతనికేమో భార్య చనిపోవాలి! అటు తర్వాత వాళ్ళ నాన్న కుదిర్చిన సంబంధంతో, పెద్దింటిఅమ్మాయికి తాళి కట్టాలి. పొరపాటున చేసిన చిన్న పొరపాటుకు, ఆమె చేతిలో కీలుబొమ్మ కాకూడదు. అదే ఇతని డి.సి.ఆపరేషన్ అంటే డెత్ కమిట్‌మెంట్ (Death Commitment) ఇక పోతే ప్రత్తి వ్యాపార నష్టం భర్తీ చేయడం . రెండిటికి ఒకే చర్య — దానికి సమాధానం ఇదే " — అంటూ అట్టపెట్టెను తోశాడు ముందుకు — మూర్తి ఆత్రుతగా దాన్ని తెరచి చూశాడు. అంతే — అదిరి పోయాడు. డైన మైట్.

రమణ మౌనంగా వున్నాడు.

మూర్తికి ఇంకా అర్థం కాలేదు —

దాన్ని తెలుసుకున్న కె.డి.రావ్ —

"ఫార్ములా డబుల్ పోర్ ప్రకారం, నీ షాపు పైన వున్న ఖాళీ రూంలో రమణ అద్దెకు దిగుతాడు. ఆమె సాయంత్రం రైలు నుండి నేరుగా ఆ గదిలో దిగుతుంది. అనుకున్న ప్రకారం, ఆమె స్టౌ వెలిగించడం, సిలిండర్ ప్రేలడం, షాపులో కూడా ఒక్కసారిగా ప్రేలుడు సంభవించడం జరుగుతుంది. దాంతో భవనం ఒకవైపు బీటు వారుతుంది".

"ఇదెలా సాధ్యం, భవనం బీటువారితే నాకే నష్టం. కేవలం ప్రత్తి మాత్రమే కాలిపోయే ఏర్పాట్లు చెయ్యాలి. ఇన్సూరెన్స్ వాళ్ళు మన లాంటి మతి లేని వాళ్ళు కాదు "— మూర్తి ఆవేశం.

" ఆ ఏర్పాట్లు నావి. భవనానికి ఇన్సూరెన్స్ చేసే పని నీది "— కె.డి.రావ్.

వారం గడిచిపోయింది.

ఆదివారం. శ్రీనివాస కాటన్ ఏజెన్సీ భవనంలో సిలిండర్ ప్రేలి, భవనం కూలిపోయిన వార్త స్థానిక పత్రికలు విశేషంగా ప్రచురించాయి.

నైట్‌కింగ్ బార్‌లో . . మూర్తి, కె.డి.రావ్

"ఎలా వుంది మన ప్లాను "— కె.డి.రావన్నాడు.

"బాగానే వుంది. వందరెట్లు పైగా లాభమొచ్చింది. ఇప్పుడు ఇంకోపని చేసి పెట్టాలి ". — మూర్తి అన్నాడు.

"ఇంకో హత్యా?"

"ఈసారి హత్యకాదు — పెళ్ళి సంబంధం చూడాలి."

" ఎవరికి" —

"ఆఖరు క్షణంలో, నేను చేసిన ఏర్పాటు వల్ల రమణ చనిపోయి, ఆ అమ్మాయి బ్రతికిందిగా — ఆమెకు "—

"సరే" — కె.డి.రావ్ ముఖంలో ఎలాంటి భావాలు లేవు.

అరగంట గడచిపోయింది. బార్ ఖాళీ అవుతోంది.

"ఏమనుకోనంటే — ఓ ప్రశ్న " కె.డి.రావ్.

"తెలుసు — ఆ అమ్మాయిని ఎందుకు ఆదుకుంటున్నావనే కదా — నీ ప్రశ్న. కేవలం క్షణికోద్రేకానికి ఓ అమ్మాయి జీవితాన్నినాశనం చెయ్యాలనే వుద్దేశం గల రమణ లాంటి వాళ్ళకు — బుద్ధి చెప్పాలనే ఈ మార్పు చేశాను. అయితే ఆ అమ్మాయి నా చెల్లెలని ఆఖరు క్షణంలో తెలిసింది ".— మూర్తి లేచాడు.

కె.డి.రావ్ షాక్ నుండి ఇంకా తేరుకోలేదు.